
# ఒంటి స్తంభం మేడ

'వంశీ'



నవమి వెన్నెల్లో ఒంటి స్తంభం మేడ మెరిసిపోతూంది. రాత్రి పది దాటిపోయింది. ఒకో ఫ్లాటులో దీపాలూ ఆరిపోతున్నాయి. గేటులోకి రాగానే మేడకేసి చూసిన నాకు గుండె దడదడలాడింది. కవిగారు తొమ్మిది గంటలకి రమ్మన్నాడు. నడక పరుగైంది.

అంత కంగారులోనూ కాళ్ళు మేడ ముందుకు రాగానే ఆగిపోయాయి. చూపులు ఎనిమిదో అంతస్తుమీద నిలిచాయి. ఇంకా నిద్ర పోకుండా కిటికీ దగ్గర జాగరణ చేస్తున్న రాజకుమారి చెయ్యి ఊపింది. తలలో మల్లె పూలు కిటికీలోంచి నా భుజానికి గుచ్చుకునేంత గురితో విసిరింది. కంగారు మరింత పెరిగిపోయింది. వాసనైనా చూడకుండా జేబులో కుక్కేసుకుని పరుగెట్టాను మేడకి ఎదురుగా వున్న గెస్టుహౌసులోకి.

తలుపు చప్పుడుకి బెడ్ మీద నిద్రపోతున్న అరవై ఏళ్ళ కవిగారు కొంచెంగా కదిలి కళ్ళు విప్పారు.

"ఏవయ్యా! ఏమిటీ ఆలశ్యం?"

"సారీ సర్! ఆటోల్లేవు. ఆఖరి బస్సు చాలా ఆలశ్యంగా వచ్చింది"

"పోన్లే. కూర్చో. నేను కాస్సేపు నిద్రపోతాను"

"మరి.... ప్రొద్దుట షూటింగ్‌కి సీన్సు?"

"మీ డైరెక్టర్‌కి ఇందాక ఫోన్లో చెప్పేశాను. మధ్యాహ్నం ప్లాన్ చేసే సీన్ గురించి ఆలోచిస్తున్నాను"

హమ్మయ్య! గుండెల్లో భయం. నీరసం రెండూ పోయాయి. ఆలశ్యంగా వచ్చినందుకు ఏమీ అన్లేదు సరిగదా మొత్తానికి సీనే ఫోన్లో అప్పగించేశానన్నాడు.

కవిగారు నిద్రలోకి వెళ్ళిపోయారు చాలా సుఖంగా.

దక్షిణం వైపు కిటికీ తెరిచాను. ఒంటి స్తంభంమేడ అందంగా కన్పించింది వెన్నెల్లో ఎనిమిదో అంతస్తులో లైట్లు కూడా ఆరిపోయాయి. పాపం! అలసిపోయిన రాజకుమారి కళ్లు నిద్రకావాలి అని వుంటాయ్.

జేబులో మల్లెపూలు తీసి టేబుల్ మీద పెట్టాను. వాసన గదంతా గుబాళిస్తూంది. 'తందన నందన తాళం వరుం - పళభావం వరుం— పుదు చందన మల్లిగ వాసన వరుం' తమిళం పాట గుర్తొచ్చింది. వాసనకి నిద్రలో కవిగారు కదుల్తున్నారు. మేంతీస్తున్న 'ప్రేమ కావ్యం' సినిమా స్క్రిప్టు ఫైలు మల్లెపూల మీద మూతపెట్టాను.

మళ్ళీ పాట. రాజకుమారి పాట. ఇరవై రోజుల్లో దగ్గరైపోయిన ఆ వయసు తోటలో వలపుపాట.


## 2

నేనీ సినిమా కంపెనీలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరికూడా ఇరవై రోజులే అయింది.

ప్రొడ్యూసర్‌గారు చాలా సాధకబాధకాలకి గురై చాలా సక్సెస్‌లూ, ఫ్లాపులు కూడా తీసి చాలా పొదుపు నేర్చుకున్నాడు. స్టోరీ డిస్కషన్‌కి హోటళ్ళలో రూమ్స్ తీయడాయన. అన్ని వసతులూ ఏర్పరిచి సదరు డిస్కషన్సుకి ఒక ఇల్లే కట్టించేశాడు.

ఆ ఇంట్లోనే మేం కథ మీద చర్చలు చేస్తున్నాం.

వచ్చిన మొదటి రోజే దక్షిణం వైపు కిటికీ తీశాను గాలి కోసం: ఎనిమిదో అంతస్తులోంచి ఉధృతంగా విన్పిస్తున్నాయి వీణా తరంగాలు.




సాయంత్రం తెలిసింది ఆ ఫ్లాట్ ఓ మళయాళీ భూత వైద్యుడిదని. మరి వీణ?

గ్రామ్‌ఫోన్ రికార్డనుకున్నాం. టేప్ రికార్డరని కూడా ఊహించాం. రెండూ కాదని. ఆ వీణ వాయించే చేతులు ఆ భూతవైద్యుడి మేనకోడలివని తెల్సింది తర్వాత.

రెండోరోజు ఉతికిన తెల్లచీర చివర కిటికీ ఊచకి ముడిపేస్తూన్న చేతులు కన్పించాయి. రాత్రాను రూపం. చాలా అందగత్తె. బాల వితంతువట.

కథ మీద చర్చ మొదలైంది.

నా కుర్చీ దక్షిణం కిటికీ వారగా వేసుకు కూర్చున్నాను.



కవిగారు సీన్ నెరేట్ చేస్తున్నారు. తక్కినవాళ్ళలో ఒకాయన అలా బావోదంటున్నాడు. మూడో ఆయన ఎలా అయితే బావుంటుందో కన్విన్సింగ్‌గా చెప్తున్నాడు. వాళ్ళనుకున్నది ఏ ఒక్కటీ వదలకుండా రాసుకోడం. మళ్ళీ అడిగినప్పుడు ఎవరేమన్నదీ విపులంగా చెప్పడం నా పని. మధ్య మధ్యలో కిటికీ లోంచి చూడ్డం రెండో పని.

మూడు రోజులైంది. మా కథ హీరో, హీరోయిన్ల తగాదా వరకూ వచ్చింది. నా కథ కేవలం చూపుల వరకూ అయినా రాలేదు.

ఆమె గమనించింది. ఎదురుగా వున్న క్రీమ్ కలర్ అవుట్ హౌస్‌లో కిటికీలోంచి రెండు కళ్ళు తనని వెంటాడుతున్నాయని.

ఆ భూత వైద్యుడి ఇంట్లోంచి అర్ధరాత్రి అపరాత్రి అనకుండా భయంకరమైన మంత్ర ఘోష విన్పించేది. ఆ టైములో రాజకుమారి కూడా కన్పించేది కాదు. మళ్ళ రెండేసి రోజులు ఎలాంటి శబ్దమూ విన్పించేది కాదు.

ఆ సమయాల్లోనే రాజకుమారి వీణా వాదం.

ఒకోసారి భూత వైద్యుడి భార్యా రాజకుమారీ దెబ్బలాడుకునే వారు. అప్పుడప్పుడూ నవ్వుకునే వారుకూడా. అక్కడి సందర్భాన్ని బట్టి విషాదంగానూ, ఆనందంగానూ పలికేది వీణ.

వారం అయింది.

గొడవపడప్పుడు నేనో రిలీఫ్‌గా తయారయ్యాను రాజకుమారికి కిటికీ తలుపులు తెరిచి ఆ పనీ ఈ పనీ చేస్తున్నట్టు అక్కడే తచ్చాడేది. నేను ఆమె అందమైన చేతుల్నే చూసేవాణ్ని.

ఏడో రోజుకి చాలా ధైర్యం వచ్చింది. మా గెస్ట్‌హౌస్ బాల్కనీలో ఒక అద్దాన్ని పెట్టి వాళ్ళ ఫ్లాట్‌లోకి రిఫ్లెక్ట్ అయ్యే ఏర్పాటు చేశాను.

అద్దం ప్రతిబింబం వాళ్ళ ఎనిమిదో అంతస్తుగదిలో పడేసరికి కిటికీ దగ్గరకొచ్చింది.

నవ్వుకి జవాబుగా నవ్వింది.

నీ చేతులంటే నాకు చాలా ఇష్టం. అని మూగగా సైగ చేశాను.

అర్థమైన తను ఆ రెండు చేతులూ కిటికీ లోంచి బయటపెట్టి గలగలా ఊపి లోనికెళ్ళిపోయింది.

ఆ మర్నాటి నుంచీ నేను కిటికిలోంచి చప్పట్లు కొడ్తే ఆమె జవాబుగా చప్పట్లు కొట్టింది.

ఓ రోజు సాయంత్రం—మనసేం బాగో లేదు ఇవాళ్టికి వెళ్ళిపోతానయ్య కొంచెం టాక్సీ పిలుస్తావా? అన్నారు కవిగారు.

టాక్సీకోసం మౌంట్ రోడ్ వచ్చాను.

రాజకుమారి కన్పించింది ముందు నడుస్తూ చేతిలో వీణ తీగలు.

చప్పట్లు కొడితే గిరుక్కున వెనక్కి తిరిగి చూసింది.

నేనే! మీ ఎదురు గెస్ట్‌హౌస్‌లో కిటికీ ప్రియుణ్ణి—అన్నట్టు చెప్పాను మూగగానే.

రాజకుమారి నవ్వేసింది.

క్షణంలో తెల్సిందేమిటంటే ఆమెకి మలయాళం తప్ప మరే ఇతర భాషలు తెలీదని నాకా మళయాళంలో ఒక్కపదానిక్కూడా అర్థం తెలీదు.

ఖర్మ! ఎదురుగా ఉన్నా ఇద్దరం మూగగానే సంభాషించుకోక తప్పలేదు.

నీ చేతులు చూపించమని కోరాను.

నవ్వుతూ వీణ తీగలు పట్టుకున్న చేతుల్ని చూపించింది. అందంగా ఉన్న పొడుగాటి వేళ్ళు "నాకు నువ్వంటే ఇష్టం ఉందో లేదో తెలీదుగాని ఈ చేతులంటే వల్లమాలిన ఇది నాకు. నాకివి ఇచ్చెయ్" అన్నాను.

నవ్వేసి తీసుకో! అని చాచింది.

నాకు నీకంటే ముందు నీ చేతులే పరిచయం. ఈ చేతులు అద్భుతంగా వీణ వాయిస్తూ పరిచయమయ్యాయి ఈ చేతులే నీటిబొట్లు రాలే నీ తడి చీర ఆరబెడ్తూ కన్పించాయి. ఈ చేతులే చప్పట్లు చరిచాయి అని సైగల్తో చెబుతూ పక్కకి చూసుకుంటే రాజకుమారి లేదు. చుట్టూ ముగ్గురు నల్లరు నిలబడి చోద్యంగా చూస్తున్నారు. అక్కడ్నుంచి బయట పడ్డానికి చచ్చిన పీన్గయింది.

## 3

అర్ధరాత్రి పన్నెండయింది.

కవిగారు నిద్రలేచి ఆలోచిస్తున్నారు. సీన్ ఎంతకీ కుదిరి చావడం లేనట్టుంది. ముఖం చాలా ఇబ్బందిగా పెడ్తూ లేచి కూర్చుని పచార్లు చేస్తున్నారు.

హీరో అన్న చిన్న మాటకి అపార్థం చేసుకుని పోతుంది నాయిక "ఇన్నాళ్ళు నీ తరపున ఎన్ని ఇబ్బందులకి గురైనా నువ్వు వున్నావనే ధైర్యంతో సహించాను. భరించాను. అలాంటి నా నువ్వే నన్ను ఇంతమాట అంటావన్నది నేను ఏ స్థితిలోనూ ఊహించలేదు"– అంటూ వెళ్ళిపోతుంది అదీ సందర్భం.

"సీనంతా డైలాగ్ మీద బేస్ అయ్యివుందయ్యా వెధవ డైలాగు వచ్చి చావడం లేదు" విసుక్కుంటున్నారు కవిగారు.

"ప్రేమించుకున్న ప్రతి ఇద్దరూ విడిపోక తప్పదా! సార్?" అడిగేను.

"ప్రపంచంలో గొప్ప ప్రేమ కథల్లో ప్రతి జంటా విడిపోయారు మరి" అన్నారు కవిగారు.

"అంటే ఆ జంటని విడదీస్తే మనది కూడా గొప్పకథ అవుతుందని మీ ఉద్దేశ్యమా?"

"అదేం కాదయ్యా! ప్రేమకి ఒక ఆవేశం ఉంటుంది. ఆ ఆవేశమే ఇలాంటి స్పర్థలు తెచ్చిపెడ్తుంది. ఆవేశంలేంది ప్రేమలేదు ....అదిలేని ప్రేమేకాదు. రాసుకో ఈ డైలాగ్ బాగుందనిపిస్తుందని.

## 4

బాగా తెల్లవారింది.

కవిగారు సీన్ చెప్పేసి వెళ్ళి గంటయింది.

కుర్చీలోనే కునుకు పట్టింది.

అంతలో-

### తిరుమల

సినీనటి స్మితశ్రీని ఇంటర్వ్యూ చేస్తూ "మీ నటజీవితం ఇన్నిమలుపులు తిరిగి చివరికి నటనలో తారాస్థాయికి చేరుకోడానికి కారణం ఏమిటి?" విలేకరి అడిగాడు.

"ఏముంది. బస్‌లో మా అమ్మ తిరుమల కొండకెలుతుంటే నే పుట్టానట!" చెప్పింది స్మితశ్రీ

రాపెళ్ళ శ్రీనివాసరావు
(బలిజేపల్లి)

అరుపులు ఎవరో గొడవపడ్తున్నారు. కిటికీలోంచి చూస్తే ఎనిమిదో నంబరు ఫ్లాట్లోంచి ఆ భూతవైద్యుడు రాజకుమారి మీద కుంకుమని తీస్తున్నాడు. ఆమె కూడా చాలా మొండిగా సమాధానాలు చెబుతోంది. విషయం అర్థం కాలేదు. కన్పిస్తున్నది మట్టుకు అది!

చాలాసేపు స్టడీ చేస్తే అర్థమయింది. ఏమిటంటే దేనికో ఆమెను ఒప్పించే ప్రయత్నాలు చేస్తున్నాడు. ఆమె ససేమిరా కాదంటుంది అదీ సంగతి ఘట్టం చివరిలో రాజకుమారి ఏడుస్తుంది. భూత వైద్యుడు లోనికెళ్ళిపోయాడు అలా దారిలోకిరా అన్నట్టు.

సాయంత్రం తడి చీరలో కన్పించింది రాజకుమారి ఉబ్బిన ఆమె ముఖం పగలంతా ఏడ్చినట్టు తెలుపుతోంది. నన్ను చూసి పలికించుకుని తక్కువ చీరలు ఆరబెడ్తుంది.

ఆమెకున్న అయిదు తెల్ల చీరలూ బాల్కనీలో సాయంత్రం గాలికి ఎగురుతున్నాయ్. ఆమెలోని కెళ్ళిన అయిదు నిమిషాలకి మరో మనిషి ఇందాక ఆమె వంటినున్న తడిచీర పట్టుకొచ్చి ఆరబెడ్తుంటే నాకు ఠక్కున గుర్తొచ్చింది.

"నీ చీరలు పల్చగా మెత్తగా వుంటాయ్ అవునూ! నీ కెన్ని చీరలున్నాయ్?" అని తను అడిగితే చెప్పిందామె "ఆరు" అని.

మరిప్పుడు ఆరు చీరలూ బయటే ఆరుతుంటే లోపల వున్న ఆమె ఏం కట్టుకుంది? అర్థం కాలేదు.

రాత్రి పది దాటాక భయానకంగా మంత్ర ఘోష విన్పించింది. రాజకుమారి మావయ్య ఆదే ఆ భూతవైదుడు క్షుద్ర దేవతని ఉపాసిస్తున్నాడు.

## 5

మర్నాడు ఒక వార్త విని స్తంభించిపోయాను భూత వైద్యుడు క్షుద్ర దేవతని ఆవాహన చేసుకునేందుకు కొత్తకొత్త పూజలు చేస్తున్నాడట. ఆ పూజకి కన్యగావున్న స్త్రీ నగ్నంగా అమ్మవారి ముందు కూర్చోవాలిట. బాల్య వితంతువైన రాజకుమారిని నిన్న నగ్నంగా పూజలో కూర్చోబెట్టాడు.

వాణ్ని చంపేద్దామన్నంత కోపం వచ్చింది.

మర్నాడు రాత్రికూడా నిన్నట్లానే దెబ్బలాట జరుగుతున్నట్టుంది అద్దాల్లోంచి నలుగురి నీడలు కదుల్తూ కన్పించాయ్ తక్కిన వాళ్ళు భూతవైదుడ్ని సమర్థిస్తున్నట్టున్నారు.

రాజకుమారి మళ్ళీ ఏడుస్తోంది.

చాలా రాత్రికి గొడవ సద్దుమణిగింది.

కిటికీ దగ్గరే ఏడుస్తూ కూచుంది రాజకుమారి.

చప్పట్లు కొట్టాను

జవాబు లేదు

మళ్ళీ మళ్ళీ చప్పట్లు అలా మూడుసార్లు

ఆమె కనీసం తలెత్తకుండాలోనికెళ్ళిపోయింది.

అర్థం కాలేదు నా కారణంగానా ఆమె దెబ్బలాడ్తుంది? ఏమిటో అయోమయం.

కాసేపటికి వీణలోంచి విషాదరాగం అలలు అలలుగా వచ్చి గుండెల్ని గుచ్చుకుని అనంతరం చొచ్చుకు పోతుంది.

## 6


ఆ రోజామె కన్పించింది చేతిలో వీణ తీగెలు లేవు అడిగితే అమ్మేశారని చెప్పింది.

ఏమిటో! ఆమె పూర్వంలా నవ్వు ముఖంతో మాట్లాడ్డం లేదు ప్రశ్నకి జవాబు చెప్పడం సభ్యత అనుకుని ఇస్తుంది.

కొంతదూరం నడిచాం

ఠక్కున ఆగిపోయింది రాజకుమారి "ఎందుకు నా వెనకిలా వెంట బడ్తావ్? దయచేసి వెళ్ళు నీకు నేను ఏ విధంగానూ ఉపయోగపడను"" అంది.

క్షణం విస్తుపోయాను ఏమనాలో తెలీ



లేదు ఆ చేతులు నావి అందుకు వెంటబడ్తున్నాను అన్నాను.

అంత బాధలోనూ నవ్వేసి వెళ్ళిపోయింది.

## 7

నేను చనిపోతున్నాను నీకు నేను కావాలంటే రక్షించుకో! అనే వర్తమానం చదివిన నాకళ్ళు బైర్లుకమ్మాయ్ చెప్పలేని భయం ఏం చెయ్యాలో అర్థంగాని స్థితి, ఇలా ఆలోచిస్తుండగానే కవిగారు వచ్చారు. ముఖం చూస్తే చాలా టెన్షన్‌లో ఉన్నట్టున్నాడు,

ఏం మాట్లాడకుండా రాసుకో క్లయిమాక్స్ సీన్స్ అన్నాడు.

పేపర్లు తీసుకున్నాను

చెప్పుకు పోతున్నాడాయన

రాస్తూ కిటికీ వెనక్కి చూస్తున్నాను మధ్య మధ్య

"ఏమిటయ్యా! నేను సీరియస్‌గా క్లైమాక్స్ సీన్ చెబుతుంటే నీమిటి వెనకి వెనక్కి చూస్తావ్?" విసుక్కున్నాడు కవిగారు!

మాటంటే సహించలేని తనంనాది

ఆయన ప్రశ్నకి ఎలాంటి జవాబూ చెప్పకుండా తలదించాను,

తెలతెలవారుతోంది నేనిక కిటికీవైపు చూడ్డలేదు

కవిగారు క్లయిమాక్స్ చెప్పడం అయిపోయిందీ

లోపట్నుంచి భయంకరంగా మంత్రాలు!

క్షుద్ర దేవతలకి ఆమెని బలియిస్తాడట. భూతవైద్యుడు

వార్త విన్న మరుక్షణం దబ్బున కింద పడ్డాను

ఓపిక తెచ్చుకుని లేవడానికి చాలా ఓపిక పట్టింది.

అంతలో ప్రొడ్యూసర్ అర్జంటుగా క్లయిమాక్స్ సీన్స్ పట్టుకు రమ్మని ఫోన్ చేశాడు.

బస్‌స్టాప్‌కి వచ్చాను

ఎంతకీ బస్‌రాదు వార్త విన్నప్పటినుంచీ జ్వరం వచ్చినట్టుంది.

కాస్సేపటికి ఒక ముసలామె నా దగ్గర కొచ్చి నిలబడి తన చేతిలో వున్న ఒక సంచి నాకిచ్చింది.

దేనికంటే జవాబు చెప్పకుండా వెళ్ళిపోయింది.


కొంపదీసి ఏదో దొంగతనం చేసినాకు అంటగట్టటంలేదు గదా!


ఓ మూలకి వెళ్ళి సంచి విప్పిచూస్తే–

రక్తంతో నిండిన రెండు చేతులు నరికి అచేతనంగా పడున్నాయ్

ఎలాంటి సందేహంలేదు ఆ చేతులు రాజకుమారివే.

# సంక్రాంతి ముగ్గులు





కుమారి. ఆర్. సత్యవతి, మద్రాసు